**Sakshi**

**Date: March 19, 2010**
**Edition: Hyderabad**

**Headline: Dalmia Cement restructures operations**

## పునర్వ్యవస్థీకరణ బాటలో...

# దాల్మియా సిమెంట్

- ప్రత్యేక కంపెనీలోకి సిమెంటు, విద్యుత్, ఇతర వ్యాపారాలు
- ఇంటిగ్రేటెడ్ షుగర్ కంపెనీగా డీసీబీఎల్
- వాటాదారులకు కొత్త కంపెనీలో మరో షేరు




హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:

దాల్మియా సిమెంట్(భారత్)లిమిటెడ్(డీసీబీఎల్).. భారీ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమైంది. ప్రస్తుత కంపెనీలోని కొన్ని విభాగాలను విడదీసి మరో కంపెనీలోకి బదిలీ చేయాలని గురువారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. డీసీబీఎల్‌కు అనుబంధ సంస్థగా ఉన్న దాల్మియా భారత్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్(డీబీఈఎల్) అనే కంపెనీలోకి సిమెంటు, విద్యుత్ సహా ఇతర వ్యాపారాలను బదిలీ చేయనున్నారు. ఈ క్రమంలో డీసీబీఎల్ వాటాదారులకు డీబీఈఎల్ కంపెనీలో మరో షేరును కేటాయిస్తారు. అంటే డీసీబీఎల్‌లో ఉన్న ఒక షేరుకు డీబీఈఎల్‌లో మరో షేరు దక్కుతుందన్నమాట. వ్యాపారాల బదిలీకి ఏప్రిల్ 1ని నిర్దిష్ట తేదీగా నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటైన డీబీఈఎల్ సంస్థను బీఎస్ఈ, ఎన్ఎస్ఈ, మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయనున్నారు. ప్రస్తుతమున్న డీసీబీఎల్.. ఇక ముందు ఇంటిగ్రేటెడ్ షుగర్ కంపెనీగా కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ప్యూర్‌ప్లేపై దృష్టి సారించడం, వృద్ధి వేగానికి బాటలు వేయడం, నిధుల సమీకరణను సులభతరం చేయడం, వాటాదారులకు అదనపు లిక్విడిటీని కల్పిస్తూ... మరింత యాజమాన్య అవకాశాన్ని కల్పించడం, వాటాదారుల విలువ పెంపు అనే ప్రధాన అంశాలను దృష్టిలో ఉంచుకొని రెండు ఇండిపెండెంట్ సంస్థలను ఏర్పాటు చేయాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది. డీబీఈఎల్‌కు బదిలీ కానున్న సిమెంటు, విద్యుత్ విభాగాల కోసం అవనిజ ప్రాపర్టీస్, డీసీబీ పవర్ వెంచర్స్ అనే మరో 2 అనుబంధ సంస్థలు ఏర్పాటవుతాయి. డీసీబీఎల్ పునర్వ్యవస్థీకరణ నిర్ణయానికి మద్రాస్ హైకోర్టు ఆమోదంతో పాటు మరిన్ని అనుమతులు లభించాల్సి ఉంది.

### 2010-11 క్యూ3 కల్లా పూర్తి..

2010-11 తృతీయ త్రైమాసికం నాటికి పునర్వ్యవస్థీకరణ పూర్తవుతుందని కంపెనీ భావిస్తోంది. ప్రస్తుతం 90 లక్షల టన్నుల వార్షిక సామర్థ్యం కలిగిన దాల్మియా సిమెంట్.. భవిష్యత్‌లో మరో కోటి టన్నుల వార్షిక సామర్థ్యంపై దృష్టి సారిస్తోంది. దీనికి 53 లక్షల టన్నుల సామర్థ్యమున్న ఓసీఎల్ ఇండియాలో 45% వాటా ఉంది. విద్యుత్‌లో ప్రస్తుతం 72 మె.వా. ఉత్పత్తి సామర్థ్యం ఉంది. చక్కెర వ్యాపారంలో రోజుకు 22,500 టన్నుల క్రషింగ్ సామర్థ్యం ఉత్తర ప్రదేశ్‌లో ఉంది.

### నిధుల సమీకరణ..

రూ.4,500 కోట్లతో కొత్తగా కోటి టన్నుల సామర్థ్యాన్ని సంతరించుకొనేందుకై రూ.750 కోట్ల నిధుల సమీకరణకు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలను సంప్రదిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ ప్రాజెక్టులో రూ.3,250 కోట్ల రుణం, రూ.1,250 కోట్ల ఈక్విటీ ఉంటుందని దాల్మియా సిమెంట్ ఎండీ పునీత్ దాల్మియా ఢిల్లీలో చెప్పారు. ఇందులో ఇప్పటికే రూ.250 కోట్లను ఈక్విటీగా సమకూర్చామని, మిగిలిన రూ.1,000 కోట్లకుగాను రూ.750 కోట్లను పీఈ సంస్థల ద్వారా సేకరించేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. మిగిలిన రూ.250 కోట్లను అంతర్గత వనరుల ద్వారా సమీకరిస్తామన్నారు. చక్కెర రంగంలో విస్తరించేందుకు దక్షిణాది రాష్ట్రాల్లో రోజుకు 1,500 నుంచి 2,500 టన్నుల వరకు క్రషింగ్ సామర్థ్యమున్న మధ్య స్థాయి కంపెనీలను కొనుగోలు చేస్తామని తెలిపారు. విద్యుత్ సామర్థ్యాన్ని ఏడాదిలోగా 300 మెగావాట్లకు పెంచనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 1,000 మె.వా. విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధి దశలో ఉన్నాయన్నారు. భవిష్యత్‌లో థర్మల్ కాకుండా ఇతర విద్యుత్ రంగాల్లోనూ అవకాశాలను పరిశీలిస్తామన్నారు.

**Synopsis:**

Cement, Power and other businesses to a new firm.
DCBL as new integrated Sugar Company
Shareholders will get one share in new firm

Dalmia said it would hive off its cement, power and refractory businesses to a new entity Dalmia Bharat Enterprises Ltd. (DBEL) as part of its restructuring plan, to pursue aggressive growth.

Puneet Dalmia, MD, DCBL said that the sugar making division, however, will remain with the parent company. DCBL shareholders would get one share in DBEL for every share they held in the company. The appointed date for transfer is April 1.

DBEL shares would be listed on the Bombay, National Madras stock exchanges after the completion of the restructuring scheme. Restructuring completion might take 8-10 months from now. The proposed entity will have 100 per cent control over Avnija, which will operate the 9-million tonne cement making capacity; full control on Dalmia Cement Ventures, which plans to have 10-million tonne greenfield capacity and 45 per cent holding in OCL India, which has 5.3 million tonnes capacity. The power business has 72 MW capacity now. DCBL, under which the sugar business will run, might also be rechristened, but the company is yet to find a suitable name. It has 22,500 tonnes a day cane crushing capacity at three plants in Uttar Pradesh.

With Rs 4,500 crores, to increase production capacity to 1 crore tones. Dalmia is intending to raise Rs 700 crores through private equity (PE) industries. In this Rs 3,250 crores will be credit, Rs 1,250 crores will Equity said by Mr.Puneet Dalmia. Already Rs 250 cr secured through equity and in remaining 1000 cr, Rs 750 cr will be raised through private equity.

To expand in sugar sector, Dalmia said we are planning to buy the middle level companies in south India whose crushing capacity is 1,500 – 2,500 tones per day.Dalmia said power capacity will increase to 300 mw in one year. Present 1000 mw power projects are in progress stage.